నిలిచిన 'మిషన్ భగీరథ'.. తప్పని తాగునీటి వ్యథ!

ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం సమక గ్రామంలో రెండు రోజుల నుంచి మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదు. దీంతో గ్రామస్థులు తాగునీటికి అష్టకష్టాలు పడుతున్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని అడ ప్రాజెక్టు నుంచి మిషన్ భగీరథ ద్వారా ఏజెన్సీలోని 640 గ్రామాలకు తాగునీరు అందేది. ప్రస్తుతం.. ఆ ప్రాజెక్టు వద్ద సమస్య తలెత్తి నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో రెండు రోజులుగా గ్రామస్థులు గ్రామ శివారులోని వ్యవసాయ బావి నుంచి బిందెలు, ఎడ్లబండ్లలో డ్రమ్ములు పెట్టి నీటిని తెచ్చుకుంటున్నారు. ఈ బావికి కొద్ది దూరంలోనే మిషన్ భగీరథ ట్యాంకును చూడొచ్చు. సమక గ్రామంలో 130కిపైగా కుటుంబాలు ఉన్నాయి. సుమారు 500లకు పైగా జానాభా ఉంటుంది. ఏప్రిల్ నెలలోనే పరిస్థితులు ఇలా ఉంటే.. మేలో ఎలా ఉంటాయోనని ఆదివాసులు ఆందోళన చెందుతున్నారు. –ఇంద్రవెల్లి

పండుగపూట.. నీళ్ల కోసం తోపులాట!

నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరంలో రెండు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోయింది. అధికారులు కంటితుడుపుగా మంగళవారం గ్రామపంచాయతీ ట్యాంకర్ ద్వారా రెండు ట్రిప్పుల నీటిని సరఫరా చేశారు. అయితే.. ఆ నీరు గ్రామంలో ఏ మూలకూ సరిపోక ట్యాంకర్ వద్ద మహిళల మధ్య తోపులాట జరిగింది. 'కేసీఆర్ హయాంలో సాగు, తాగునీటి కోసం ఎలాంటి ఇబ్బందులు పడలేదు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక పంటలు కండ్ల ముందే ఎండిపోతుంటే ఏమీ చేయలేక లబోదిబోమంటున్నాం. కనీసం తాగడానికి కూడా నీళ్లు ఇవ్వలేని దుస్థితిలో ఉన్నారు' అంటూ మహిళలు శాపనార్థాలు పెట్టారు. ఇదే మండలంలోని జటప్రోల్, గోప్లాపురం, మంచాలకట్ట, ఎంగంపల్లితండా గ్రామాల్లో కూడా వారం రోజులుగా తాగునీరు రావడం లేదు. –పెంట్లవెల్లి

ఎప్‌సెట్‌కు పోటెత్తిన దరఖాస్తులు

- ఆలస్య రుసుంతో మే 1 వరకు దరఖాస్తు గడువు
- కొత్త పరీక్ష కేంద్రాల వేటలో జేఎన్టీయూ అధికారులు
- ఇంజినీరింగ్ కాలేజీల్లో సెంటర్ల ఏర్పాటుకు యత్నాలు

సామర్థ్యం.. దరఖాస్తుల వివరాలు

	ఇంజినీరింగ్	ఫార్మసీ
మొత్తం సామర్థ్యం	2,53,315	1,20,006
ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులు	2,50,300	97,620
మిగిలినవి	4,686	22,058

హైదరాబాద్, ఏప్రిల్ 9 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఫార్మసీ, నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీఎస్ ఎప్‌సెట్‌కు దరఖాస్తులు పోటెత్తాయి. ఎప్‌సెట్ పరీక్షలు నిర్వహించే సెంటర్ల పరిమితికి మించి దరఖాస్తులు వస్తున్నాయి. మంగళవారం వరకు ఎప్‌సెట్ ఇంజినీరింగ్ విభాగానికి 2,50,919, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీకి 97,995, రెండింటికి హాజరయ్యే వారు 333 మంది చొప్పున మొత్తంగా 3,49,247 దరఖాస్తులొచ్చాయి. ఆలస్య రుసుంతో మే 1 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశమున్నది. ఈ నేపథ్యంలో దరఖాస్తులు మరిన్ని పెరిగే అవకాశం ఉన్నది. దీంతో అటు సెంటర్లలో ఖాళీలు లేక, ఇటు భారీగా దరఖాస్తుల వస్తుండటంతో జేఎన్టీయూ అధికారులు కొత్త సెంటర్ల వేటలో నిమగ్నమయ్యారు. ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల్లోని ల్యాబ్ గదుల్లోనూ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. దీంట్లో భాగంగా సెంటర్లు కేటాయించేందుకు వీలున్న ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల వివరాలను తెప్పించుకుంటున్నారు. అన్నీ సవ్యంగా ఉంటే ఆయా కాలేజీల్లో కొత్త సెంటర్లను ఏర్పాటు చేయనున్నారు.

పరిమితి మించిన జోన్ల బ్లాక్

- ఎప్‌సెట్ ఇంజినీరింగ్ పరీక్ష రాసేవారికి రెండు, మూడు రోజుల క్రితం వరకు హైదరాబాద్‌లోని నాలుగు జోన్లలో పరీక్ష కేంద్రాలు కేటాయించే పరిస్థితి ఉంది. కానీ ఇప్పుడు హైదరాబాద్-1, హైదరాబాద్-3 జోన్లను బ్లాక్ చేశారు. జోన్-1లో 45,923, జోన్ -3లో 39,835 సీటింగ్ కెపాసిటీ ఉండగా, ఈ రెండు జోన్ల పరిమితి మించడంతో ఆయా జోన్లను అధికారులు బ్లాక్ చేశారు.
- హైదరాబాద్ జోన్-4 సామర్థ్యం 27 వేలు కాగా, ఇప్పటికే 26 వేల దరఖాస్తులు వచ్చాయి. జోన్-2 సామర్థ్యం 43,592 కాగా, ఇప్పటి వరకు 41 వేలకు పైగా వచ్చాయి. కొత్త దరఖాస్తుదారులకు ఈ జోన్‌లోనే పరీక్ష కేంద్రాలను కేటాయిస్తున్నారు. ఇంకా 4 వేలకు పైగా దరఖాస్తులొస్తే ఇవి కూడా బ్లాక్ చేయాల్సిందే.
- ఫార్మసీ విద్యార్థుల కోసం కేటాయించిన సెంటర్లల్లో 22 వేల ఖాళీలు ఉన్నాయి. హైదరాబాద్ జోన్-1లో 2,445, జోన్-2లో 16,660 చొప్పున ఖాళీలు ఉన్నాయి. నిరుడు ఫార్మసీకి లక్షకు పైగా దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుల స్వీకరణకు మరింత గడువు ఉన్నది. ఈ నేపథ్యంలో పరిస్థితిని చూసి దరఖాస్తులు తక్కువగా వస్తే ఫార్మసీ సెంటర్లల్లోని ఖాళీలను ఇంజినీరింగ్ విభాగం వాళ్లకు బదిలీ చేసే యోచనలో అధికారులు ఉన్నారు.
- హైదరాబాద్ తర్వాత ఇంజినీరింగ్‌కు అత్యధికంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో 11,900, ఉమ్మడి కరీంనగర్‌లో 10,770 సీటింగ్ సామర్థ్యం ఉండగా, మొత్తం నిండిపోవడంతో వీటినీ బ్లాక్ చేశారు.
- చిన్న పట్టణమైన నర్సంపేటలో ఇంజినీరింగ్‌కు 2,255, ఫార్మసీకి 1,353 మంది అభ్యర్థులకు పరీక్ష కేంద్రం కేటాయించే వీలుండగా, సమీప ప్రాంతాల నుంచి భారీగా దరఖాస్తులు రావడంతో అక్కడ పరీక్ష కేంద్రం కేటాయించలేని పరిస్థితి తలెత్తింది. సత్తుపల్లిలో ఇంజినీరింగ్ 2,085, ఫార్మసీకి 1,251 సామర్థ్యం ఉండగా, పరిమితి మించడంతో బ్లాక్ చేశారు.

విద్యా - ఉద్యోగ సమాచారం

టెట్ దరఖాస్తుల గడువు పెంపుపై తర్జనభర్జన

నేటితో ముగియనున్న గడువు • వచ్చిన దరఖాస్తులు 1.93 లక్షలు

హైదరాబాద్, ఏప్రిల్ 9 (నమస్తే తెలంగాణ): ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) దరఖాస్తుల గడువు పెంపుపై విద్యాశాఖ తర్జనభర్జన పడుతున్నది. గడువును పెంచాలా? వద్దా? అన్న మీమాంసలో ఉన్నది. గతంలో మొదట ప్రకటించిన గడువును పెంచిన దాఖలాలు లేకపోవడం, ఈసారి దరఖాస్తులు తక్కువగా రావడంతో ఏం చేయాలన్న అంశంపై ఎటూ తేల్చుకోలేకపోతున్నది. టెట్ దరఖాస్తుల గడువు బుధవారంతో ముగియనున్నది. మంగళవారం నాటికి టెట్‌కు 1,93,135 లక్షల దరఖాస్తులు వచ్చాయి. పేపర్-1కు 72,771, పేపర్-2కు 1,20,364 చొప్పున దరఖాస్తులు వచ్చాయి. గతంతో పోల్చితే దరఖాస్తులు భారీగా తగ్గడంతో గడువు పెంచే అంశంపై అధికారులు సమాలోచనలు జరుపుతున్నారు. ఈసారి నిరుద్యోగులతోపాటు ఉపాధ్యాయులు కూడా దరఖాస్తులు చేస్తారని విద్యాశాఖ వర్గాలు ఆశించాయి. కానీ ఈసారి 2 లక్షల మంది కూడా దరఖాస్తు చేయలేదు. టెట్ ఫీజులను భారీగా పెంచడంతోనే ఇలా జరిగింది. ఒక పేపర్‌కు వెయ్యి, రెండు పేపర్లకు రూ.2 వేలకు ఫీజులను పెంచడంతో అభ్యర్థులు దరఖాస్తు చేసేందుకు అంతగా ఆసక్తి చూపలేదు. వరుసగా సెలవుల రావడంతోనూ టెట్ దరఖాస్తులపై ప్రభావం పడింది. ఈ నేపథ్యంలో టెట్ దరఖాస్తుల స్వీకరణ గడువును పెంచి, ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రావుల రామ్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉగాది, రంజాన్ పండుగల సెలవుల కారణంగా మీ సేవ సెంటర్లు పనిచేయలేదని, మరో మూడు రోజులు అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు.

25న జేఈఈ మెయిన్-2 ఫలితాలు

హైదరాబాద్, ఏప్రిల్ 9 (నమస్తే తెలంగాణ): ఐఐటీలు, ఎన్ఐటీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జేఈఈ మెయిన్-2 పరీక్షల ఫలితాలను ఈ నెల 25న విడుదల చేస్తారు. బీఈ, బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈ ఏడాది 12.57 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తులు సమర్పించారు. జేఈఈ మెయిన్-2 పేపర్-1 పరీక్షలు మంగళవారంతో ముగియగా, ఈ నెల 12న పేపర్-2 (ఏ), పేపర్ 2(బీ) పరీక్షలు జరుగుతాయి. ఆ తర్వాత రెస్పాన్స్ షీట్లు, ప్రాథమిక కీలను విడుదలచేసి అభ్యంతరాలు స్వీకరిస్తారు.

నల్లగొండవాసికి ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో పీహెచ్‌డీ

ఓయూ నుంచి తగుళ్ల వెంకన్నకు డాక్టరేట్ పట్టా

హైదరాబాద్, ఏప్రిల్ 9 (నమస్తే తెలంగాణ): నల్లగొండ పట్టణానికి చెందిన, శాలిగౌరారం జడ్పీహెచ్ఎస్‌లో పీఈటీగా విధులు నిర్వహిస్తున్న తగుళ్ల వెంకన్నకు ఉస్మానియా యూనివర్సిటీ వ్యాయామ విద్యలో పీహెచ్‌డీ పట్టాను అందజేసింది. పాలమూరు యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఎల్బీ లక్ష్మీకాంత్ రాథోడ్ పర్యవేక్షణలో 'ఎఫెక్ట్ ఆఫ్ స్ట్రెంత్ ట్రైనింగ్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ మోటార్ క్వాలిటీస్ అండ్ ఫిజియోలాజికల్ వేరబుల్స్ అమాంగ్ మిడిల్ డిస్టెన్స్ అండ్ లాంగ్ డిస్టెన్స్ రన్నర్స్ ఆఫ్ ఉస్మానియా యూనివర్సిటీ' అనే అంశంపై పరిశోధన చేసినందుకు ఓయూ డాక్టరేట్ పట్టాను అందజేసింది.

టోఫెల్ స్కాలర్‌షిప్ 2.5 లక్షలు

ఇంగ్లండ్‌లో చదవాలనుకొనే వారికి అవకాశం

హైదరాబాద్, ఏప్రిల్ 9 (నమస్తే తెలంగాణ): ఇంగ్లండ్‌లో చదవాలనుకునే భారతీయ విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రముఖ ఎడ్యుకేషనల్ టెస్టింగ్ సర్వీసెస్ సంస్థ టోఫెల్ స్కాలర్‌షిప్ ప్రకటించింది. ఉన్నత విద్యాభ్యాసం కోసం ఇంగ్లండ్‌కు వెళ్లే వారికి రూ.2.5 లక్షల స్కాలర్‌షిప్ ఇవ్వనున్నది. జాతీయస్థాయిలో ఎంపికచేసిన 10 మందికి ఈ స్కాలర్‌షిప్ అందజేస్తారు. ఈ స్కాలర్‌షిప్ కోసం ఈ ఏడాది జూలై 15 వరకు భారతీయ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. నేషనల్ ఇండియన్ స్టూడెంట్స్ అండ్ అలుమ్ని యూనియన్ (ఎన్ఐఎస్ఏయూ) సహకారంతో టోఫెల్ ఈ స్కాలర్‌షిప్‌ను అందజేయనున్నది. 2025 విద్యా సంవత్సరంలో పుల్‌టైమ్ అండర్ గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు చేసే విద్యార్థులకు దీనిని అందజేస్తారు. అయితే టోఫెల్ టెస్టు స్కోర్ 120కి 75 మార్కులు ఉండాలి. దరఖాస్తులు సహా పూర్తి వివరాల కోసం toefltest.in/scholarship వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చు.

డిగ్రీలో కొత్తగా బీఎస్సీ బయో మెడికల్ సైన్స్

హైదరాబాద్, ఏప్రిల్ 9 (నమస్తే తెలంగాణ): డిగ్రీలో కొత్తగా బీఎస్సీ బయో మెడికల్ సైన్స్ కోర్సును తెలంగాణ ఉన్నత విద్యామండలి అందుబాటులోకి తేనున్నది. 2024-25 విద్యాసంవత్సరంలో ప్రాథమికంగా రాష్ట్రంలోని 20 అటానమస్ కాలేజీల్లో ఈ కోర్సును ప్రారంభిస్తారు. దోస్త్ ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు. ఎంబీఏలో హాస్పిటల్ మేనేజ్‌మెంట్ (బయో మెడికల్) కోర్సును కొన్ని వర్సిటీల్లో నిర్వహిస్తున్నారు. ఇంజినీరింగ్‌లోనూ బయో మెడికల్ ఇంజినీరింగ్ కోర్సును నిర్వహిస్తున్నారు. రెగ్యులర్ డిగ్రీలోను ఈ కోర్సును ప్రవేశపెట్టాలని యోచిస్తున్నారు. కోర్సు రూపకల్పన, కరికులం తయారీకి ఇప్పటికే ఒక దఫా సమావేశాన్ని నిర్వహించి నిపుణులతో చర్చలు జరిపారు. బుధవారం మాసాబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో నిపుణులతో మరోమారు సమావేశం కానున్నారు.

సికింద్రాబాద్ నుంచి ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్, ఏప్రిల్ 9 (నమస్తే తెలంగాణ) : వేసవి కాలంలో రైలు ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్నది. దీంతో అధికారులు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేస్తున్నారు. హైదరాబాద్-కటక్, సికింద్రాబాద్-ఉదయ్‌పూర్ మధ్య పది ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేశారు. ఈ నెల 16 నుంచి 30 వరకు షెడ్యూల్ వారీగా ప్రత్యేక రైళ్లు నడుస్తాయని మంగళవారం రైల్వే అధికారులు తెలిపారు.

అమెరికాలో హైదరాబాదీ అనుమానాస్పద మృతి

- నాచారానికి చెందిన అర్ఫత్‌గా గుర్తింపు
- నెల రోజులుగా ఆచూకీ లేని విద్యార్థి
- డ్రగ్ మాఫియా హత్యేనని అనుమానం

హైదరాబాద్ సిటీబ్యూరో, ఏప్రిల్ 9 (నమస్తే తెలంగాణ): ఉన్నత చదువుల కోసం ఆమెరికా వెళ్లిన హైదరాబాద్ యువకుడు నెల రోజుల నుంచి కన్పించకుండాపోయి, అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. నాచారంలోని అంబేద్కర్ కాలనీలో నివాసముండే మహ్మద్ అబ్దుల్ అర్ఫత్(25) ఐటీలో మాస్టర్స్ డిగ్రీ చేసేందుకు నిరుడు మేలో ఆమెరికాలోని క్లీవ్‌ల్యాండ్ యూనివర్సిటీకి వెళ్లాడు. గత నెల 7న అర్ఫత్ చివరిసారిగా కుటుంబసభ్యులతో మాట్లాడాడు. ఆ తర్వాత కనిపించకుండాపోయాడు. దీంతో అమెరికాలోని అర్ఫత్ స్నేహితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్‌లో ఉంటున్న అర్ఫత్ తండ్రి మహ్మద్ సలీంకు మార్చి 19న గుర్తుతెలియని నెంబర్ నుంచి కొందరు ఆగంతకులు ఫోన్ చేసి.. 'మీ కొడుకును కిడ్నాప్ చేశాం, 1200 డాలర్లు ఇస్తే వదిలేస్తాం, లేదంటే కిడ్నీలు తీసుకుంటాం' అని బెదిరించారు. తమది డ్రగ్ మాఫియా అని హెచ్చరించారు. డబ్బులు చెల్లిస్తామని, తమ కొడుకుతో ఒకసారి మాట్లాడించమని సలీం కోరగా వారు తిరస్కరించారు. దీంతో ఆందోళన చెందిన సలీం.. తన కుమారుడిని కాపాడాలని కోరుతూ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రికి లేఖ రాశారు.

డ్రగ్ మాఫియా పాపమేనా?

ఇదిలా ఉండగా అర్ఫత్ మృతదేహం లభించిందని సోమవారం రాత్రి అమెరికాలోని భారత రాయబార ఆఫీసు నుంచి కుటుంబసభ్యులకు కాల్ వచ్చింది. అమెరికాలోని అర్ఫత్ బంధువులు పరిశీలించి.. చనిపోయింది అర్ఫత్ అని గుర్తించారు. క్లీవ్‌ల్యాండ్‌లోని ఓ చెరువులో మృతదేహం లభ్యమైందని పోలీసులు తెలిపారు. అర్ఫత్‌ను డ్రగ్ మాఫియా హత్య చేసిందా? అతడి మృతికి వేరే కారణాలున్నాయా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అర్ఫత్ మృతదేహాన్ని హైదరాబాద్‌కు తరలించేందుకు సహకరిస్తామని భారత రాయబార కార్యాలయం వెల్లడించింది.

టైరు పగిలిపోయి మెట్రో డివైడర్‌ను ఢీకొన్న పల్లె రవికుమార్ కారు

పల్లె రవికి త్రుటిలో తప్పిన ప్రమాదం

ఎల్బీనగర్, ఏప్రిల్ 9: తెలంగాణ కల్లు గీత కార్మిక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నేత పల్లె రవికుమార్‌గౌడ్‌కు మంగళవారం త్రుటిలో ప్రమాదం తప్పింది. ఉగాది రోజున కొత్తపేటలోని రైతుబజార్ ఎదురుగా రవికుమార్ ప్రయాణిస్తున్న కారు టైరు పగిలింది. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి కారును డివైడర్ వైపు తిప్పడంతో పెనుప్రమాదం తప్పింది. ఉగాది పండుగ కావడంతో రైతుబజార్ ప్రాంతం, జాతీయ రహదారిపైనా రద్దీ ఉన్నప్పటికీ ఎలాంటి ప్రమాదం చోటుచేసుకోలేదు. ప్రమాదం జరిగిన సమయంలో కారులో బెలూన్లు ఓపెన్ కావడంతో రవికుమార్‌తో పాటు కారులో ఉన్న ఆయన మిత్రుడు రాజు, డ్రైవర్ ఖదీర్ స్వల్పగాయాలతో బయటపడ్డారు. ఖైరతాబాద్‌లోని ఓ దవాఖానలో చికిత్స పొందుతున్న మిత్రుడిని మంగళవారం ఉదయం పరామర్శించి, తిరుగు ప్రయాణంలో ఇంటికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకున్నది. కారు టైరు పేలడంతోనే ఈ ప్రమాదం జరిగిందని, ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని రవికుమార్ తెలిపారు.

33,028 సిమ్‌కార్డులు బ్లాక్

సైబర్ నేరాల కట్టడికి చర్యలు



హైదరాబాద్, ఏప్రిల్ 9 (నమస్తే తెలంగాణ): సైబర్ నేరాల కట్టడిలో భాగంగా దాదాపు 33,028 సిమ్ కార్డులను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో బ్లాక్ చేయించింది. ఈ బ్యూరో ఏర్పడిన కొద్ది కాలంలోనే ఇంత భారీ సంఖ్యలో సిమ్‌లు పనిచేయకుండా చేసింది. వీటితో పాటు 3,768 ఐఎంఈఐ నంబర్లను సైతం బ్లాక్ చేయించింది. వినియోగదారులను ఆకట్టుకోవడానికి సర్వీసు ప్రొవైడర్లు విచ్చలవిడిగా సిమ్‌లను ఇచ్చేస్తున్నారు. ఫ్రీ సిమ్.. విత్ వన్ మంత్ అన్‌లిమిటెడ్ డాటా ఇలా పలు ఆఫర్లు కూడా ప్రకటిస్తున్నారు. దీంతో చాలా మంది సిమ్‌లను తీసుకొని దాని ఆఫర్లు అయిపోగానే పక్కనపెడుతున్నారు. ఇలాంటి నంబర్లతో సైబర్ నేరగాళ్లు రకరకాల మోసాలకు పాల్పడుతున్నారు. అయితే వీటికి అడ్డుకట్ట వేయాలని భావించిన తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో.. సర్వీసు ప్రొవైడర్లకు లేఖలు రాసి బ్లాక్ చేయిస్తున్నది. నేషనల్ సైబర్ క్రైమ్ సిబ్బంది సహకారాన్ని కూడా తీసుకుంటున్నది.

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎ/సి - నారాయణగూడ
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ | ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి | లక్ష్మీకళ సినీఫైడ్ - మూసాపేట్
PVR ఆర్.కె - బంజారాహిల్స్ | INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ | ఎంక్యూబ్ - అత్తాపూర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ స్క్వేర్ - ఉప్పల్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | Cinépolis CCPL - మల్కాజ్‌గిరి | ఎం.జె.ఆర్ - నారపల్లి
PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి | Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | జీపీఆర్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట | Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ | ఏషియన్‌రాధిక - కాప్రా
PVR పీవీఆర్ - ఎర్రమంజిల్ | Cinépolis సుధ - శాలిబండ | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
PVR పీవీఆర్ - మూసారంబాగ్ | మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | విజయలక్ష్మి - ఎల్‌బీనగర్
PVR ప్రెస్టిజ్ ప్లైమ్ - గచ్చిబౌలి | మీరజ్ సినిమాస్ - ఐడీఎల్ | టివోలి - సికింద్రాబాద్
PVR ఐకాన్ - హైటెక్ సిటీ | మీరజ్ సినిమాస్ - చందానగర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | సినీమార్ట్ - ఆర్.సి.పురం
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ | లక్ష్మీనరసింహ - మియాపూర్ | షా కాంప్లెక్స్ - చింతల్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ | AMB ఎఎంఆర్ - మౌలాలి | జెపీ ఎ/సి - చందానగర్
INOX జి.ఎస్.ఎమ్ - మలీనాగూడ | MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ | మరియు మీ అభిమాన థియేటర్లలో
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ | MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి | GLOBAL CINEMAS LLP
INOX సత్యనెక్స్ట్ మాల్ - కవాడిగూడ | MOVIETIME ప్రైమాల్ - సనత్‌నగర్

BLOCKBUSTER 2వ వారం

దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.15,2.30,6.30,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
SVC శ్రీలక్ష్మి & ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.00,6.15,9.00
విశ్వనాథ్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మల్లికార్జున 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
కోణార్క్ 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.00,1.30,4.00,6.30,9.00,11.30
Cinépolis సుధ - శాలిబండ 11.05,1.30,1.55,4.45,7.35,10.25,11.00
MOVIETIME ప్రైమాల్ - సనత్‌నగర్ 10.00,4.00,10.00PM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.05,1.05,4.45,7.30,10.30
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.30,1.30,4.35,7.40,10.40
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.30,1.40,4.40,7.40,10.40
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,1.00,4.25,7.25,10.25
INOX జి.ఎస్.ఎమ్ - మలీనాగూడ 10.50,1.50,4.50,7.50,10.50
ASIAN ఏషియన్ స్క్వేర్ - ఉప్పల్ 10.40,1.30,4.30,7.55,10.35
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.15,1.15,4.25,7.40,10.40
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 10.30,1.30,4.50,7.50,10.50
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 10.45,1.30,4.15,7.30,10.40
PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి 10.30,11.00,2.00,5.00,8.00,11.00
INOX సత్యనెక్స్ట్ మాల్ - కవాడిగూడ 10.00,1.00,4.50,7.50,10.50
GPR జీపీఆర్ - కూకట్‌పల్లి 1.45,4.45,7.30,10.30
PVR గలేరియా - పంజాగుట్ట 10.15,1.15,4.25,7.40,10.40
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 10.00,1.00,5.00,8.00,11.00
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 10.40,1.45,4.35,7.30,10.30
PVR పీవీఆర్ - ఎర్రమంజిల్ 10.10,1.25,4.35,7.50,10.50
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.30,1.30,4.30,7.30,10.30
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.35,1.30,4.40,7.25,10.15
PVR పీవీఆర్ - మూసారంబాగ్ 10.15,1.15,4.25,7.40,10.40
మీరజ్ సినిమాస్ - ఐడీఎల్ 10.30,1.30,4.30,7.30,10.30
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 10.55,1.40,4.10,7.55,10.45
PVR ప్రెస్టిజ్ ప్లైమ్ - గచ్చిబౌలి 10.00,1.35,4.35,7.50,10.50
మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.30,1.30,4.30,7.30,10.30
AMB ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 10.00,1.30,4.30,7.15,10.25
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.00,1.00,4.10,7.25,10.25
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.05,1.05,4.45,7.30,10.30
విజయలక్ష్మి - ఎల్‌బీనగర్ 11.15,2.00,4.45,7.30,10.30
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 10.00,1.00,4.10,7.25,10.25
లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.05,1.05,4.45,7.30,10.30
టివోలి - సికింద్రాబాద్ 11.15,2.00,4.50,7.50,10.40
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 10.00,1.35,4.35,7.50,10.50
AMB ఎఎంఆర్ - మౌలాలి 10.00,11.00,1.00,2.00,4.00,5.00,7.00,8.00,7.00,11.00
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 11.00,1.40,2.00,8.10,11.15
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 10.30,2.15,4.30,8.15,10.30
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.20,4.45,7.30,10.40
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 11.00,1.40,1.55,4.50,7.40,11.15
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 9.00,11.45,2.30,5.15,8.00,10.45,11.00PM
షా కాంప్లెక్స్ - చింతల్ 11.30,2.45,6.30,9.45
Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 10.50,1.35,5.05,8.00,10.10
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.55,4.50,7.45,10.10
జెపీ ఎ/సి - చందానగర్ 10.35,1.35,4.35,7.45,10.25
తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00
సుప్త ఎ/సి - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
అలంకార్ ఎ/సి - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
ఏషియన్ లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ 11.30,2.50,6.30,9.40
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
తాళ్కూలి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.15,9.45
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట్ 11.15,2.30,6.00,9.00
SV సినీస్క్వేర్ ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.15
ముక్తా 35